

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో బీఆర్ఎస్ బచ్చన్నపేట మండల నాయకులు

ఎమ్మెల్యే 'పల్లా'ను కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు

బచ్చన్నపేట, జూన్ 25 : విదేశీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ వచ్చిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం బీఆర్ఎస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎంపీపీ బావండ్ల నాగజ్యోతీకృష్ణంరాజు, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి నేతృత్వంలో పల్లాను వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటే తామంతా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్యగౌడ్, మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్‌రెడ్డి, ఎంపీటీసీలు గుర్రాల లలితానర్సిరెడ్డి, కర్ణాల వేణుగోపాల్, మామిడి అరుణ, మాజీ కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, మాజీ సర్పంచ్‌లు ఖలీల్‌బేగంఆజాం, కోనేటి స్వామి, బందారం వినయ్, నేతలు బొమ్మెన ఆంజనేయులుగౌడ్, కొండి వెంకట్‌రెడ్డి, ఇమ్మడి జితేందర్‌రెడ్డి, మీస శ్రీనివాస్, మహ్మద్ ఆజీం, పరిదె మల్లేశ్, తిర్మల్‌రెడ్డి, పందిపెల్లి సిద్దిరాంరెడ్డి, ఈదులకంటి ప్రతాప్‌రెడ్డి, సిద్దిరాములు, గూడెపు తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

ఐలయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న గుడి వంశీధర్‌రెడ్డి

మృతుల కుటుంబాలకు జడ్పీటీసీ పరామర్శ

లింగాలఘనపురం, జూన్ 25 : మండలంలోని చీటూరులో వేర్వేరు కారణాలతో మృతి చెందిన కుటుంబాలను జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. అనారోగ్యంతో నోముల నర్సయ్య మృతి చెందగా మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల కాసోజు సతీశ్, పసుల వెంకటమ్మ మృతి చెందగా వారి కుటుంబాలను గుడి వంశీధర్‌రెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబానికి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు కొల్లూరి నరసింహులు(శివ) , కీసర దిలీప్‌రెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్, అయిల మల్లేశ్, ఉప్పల మధు, నకిర్తి మల్లయ్య, బర్ల గణేశ్, అబ్బాస్, ఎర్ర ఎల్లయ్య, మల్లయ్య, బండారి ప్రభాకర్, మహేందర్‌రెడ్డి, ఎర్ర ప్రవీణ్, కొత్తకొండ గంగాధర్ ఉన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి, జూన్ 25: మండల కేంద్రానికి చెందిన మేకల మరియమ్మ(92) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోళ్ల రవిగౌడ్‌తోపాటు నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, చింతకింది కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

కావ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న కడియం యువసేన సభ్యులు

వరంగల్ ఎంపీ కడియం కావ్యకు శుభాకాంక్షలు

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 25 : వరంగల్ ఎంపీగా ఎన్నికైన కడియం కావ్య మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ హాలులో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా కడియం యువసేన సభ్యులు కడియం కావ్యను ఢిల్లీలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు హఫీజ్, సంపత్‌రాజ్, ఇల్లందుల విజయ్, వెంకట్, యాట ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘాల సిబ్బందికి ఏకరీతి వేతన పాలసీ

సుబేదారి,జూన్ 25 : సహకార సంఘాల సిబ్బందికి ఏకరీతి హెచ్ఆర్ పాలసీకి చర్యలు తీసుకుంటామని టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు తెలిపారు. మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో బ్యాంకు జిల్లా ఎంపవర్డ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బ్యాంకు డైరెక్టర్ జగన్‌మోహన్‌రావు, వరంగల్, హనుమకొండ, జనగామ, భూపాలపల్లి జిల్లాల డీసీవోలు సంజీవ రెడ్డి, నాగేశ్వర్‌రావు, రాజేందర్‌రెడ్డి, శైలజ, బ్యాంకు సీఈవో వజీర్ సుల్తాన్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **YARA LINGA MURTHY, S/o. Y.SAMBAIAH** (Old Name), R/o. H.No. 5-12, Ramakrishnapur Village, Nadikuda Mandal, Hanumakonda Dist. T.G., 506391, That have changed my name to **YARA LINGA REDDY, S/o. YARA SAMMI REDDY** (New Name).
NTW-403

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

చికిత్స పొందుతూ మహిళ మృతి

ఎల్కతుర్తి, జూన్ 25 : మండలంలోని దండేపల్లి గ్రామానికి చెందిన కెంసారపు బొందెమ్మ(60) పక్కింటి వాళ్లు దుర్భాషలాడారనే అవమానంతో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై గోదారి రాజుకుమార్ తెలిపారు. గతంలో బొందెమ్మతో పక్కింటి వాళ్లయిన కెంసారపు ఓదెమ్మ, సూరమ్మకు గొడవ జరిగింది. అయితే, ఇందులో సూరమ్మకు అనుకూలంగా బొందెమ్మ సాక్ష్యం చెప్పింది. దీనిని మనసులో పెట్టుకున్న ఓదెమ్మ కుటుంబసభ్యులు ఈ నెల 22న బొందెమ్మను దుర్భాషలాడగా, మనస్తాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. గమనించిన కుటుంబసభ్యులు ఆమెను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందింది. మృతురాలి కోడలు సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రైతు సంక్షేమమే సర్కారు ధ్యేయం

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు, అధికారులకు సూచనలు

గానుగుపహాడ్‌లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్, రైతులు

జనగామ రూరల్, జూన్ 25 : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, ఇందుకనుగుణంగా రైతుభరోసా పథకం అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని గానుగుపహాడ్‌లో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ షేక్‌రి జ్వాన్‌బాషా, వ్యవసాయ శాఖ అధికారులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుభరోసా పథకం అమలు కోసం రైతుల నుంచి మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గానుగుపహాడ్‌కు చెందిన రైతు కాకర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పది ఎకరాలలోపు భూమి ఉన్న రైతులకు రైతుభరోసా పథకాన్ని అమలు చేయాలన్నారు. పేద రైతులకు, వ్యవసాయంపై ఆధారపడే అర్హులైన వారికి మాత్రమే అందించాలన్నారు. పంట రుణ మాఫీ పథకంలో ఆంక్షలు లేకుండా కౌలు రైతులకు కూడా అమలు చేయాలని కోరారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు ఆరోగ్య కార్డులు ఇవ్వాలన్నారు. అనంతరం మంత్రి తుమ్మల మాట్లాడుతూ జిల్లాలోని రైతు వేదికల్లో పాల్గొన్న రైతుల నుంచి అభిప్రాయాలను రాతపూర్వకంగా తీసుకోని ప్రభుత్వానికి నివేదిక పంపాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అనంతరం కలెక్టర్ అక్కడి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వేసే పంటలపై సూచనలు చేశారు. సేంద్రియ ఎరువులను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని ఆయన సూచించారు. అనంతరం వడ్లకొండలోని రైతు ఆకుల భిక్షపతి పొలంలో పచ్చిరొట్టను పరిశీలించారు. మారబోయిన బుచ్చిరాములు పొలంలో మహిళా కూలీలతో కలిసి నాట్లేశారు. కలెక్టర్ మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులు పెంచాలన్నారు. తద్వారా అధిక దిగుబడులు సాధించాలని కోరారు. విత్తనాలపై ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు.

అర్హులైన రైతులకు సాయం అందించాలి

స్టేషన్ ఘన్‌పూర్ : పది ఎకరాలలోపు రైతులకు మాత్రమే రైతుభరోసా పథకం అమలు చేయాలని పలువురు రైతులు అన్నారు. మండలంలోని చాగల్లులో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ సాగు చేయని భూములకు, గుట్టలు ఉన్న భూములకు, ఉద్యోగులకు రైతునేస్తం అందించొద్దన్నారు. రైతురుణ మాఫీని ఒకేసారి అమలు చేయాలని, సబ్సిడీపై రైతులకు సబ్సిడీపై యంత్ర పరికరాలు అందించాలని కోరారు. వ్యవసాయ అధికారి చంద్రన్‌కుమార్ మాట్లాడుతూ రైతు నేస్తం ప్రత్యక్ష ప్రసారంలో మాట్లాడేందుకు అవకాశం కల్పించకపోవడంతో రైతుల అభిప్రాయాలను లిఖిత పూర్వకంగా తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి లత, లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాల రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

ఆదాయపన్ను చెల్లించేవారికి ఇవ్వొద్దు

కొడకండ్ల : ఆదాయపు పన్ను చెల్లించే వారికి రైతుభరోసా సాయం ఇవ్వొద్దని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఐదు ఎకరాలలోపు ఉన్నవారికే పంట సాయం ఇవ్వాలని, భూములు సాగు చేస్తున్న వారికే ప్రాధాన్యమివ్వాలని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ పరశురాములు, ఏవో విజయ్‌కుమార్, ఏఈవో నవ్య పాల్గొన్నారు.

రేపు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 25 : మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం వాహనాల వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ భాస్కర్‌రావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడినటు నాలుగు వాహనాలకు వేలం నిర్వహిస్తామని వెల్లడించారు. గురువారం ఉదయం 11 గంటలకు నిర్వహించే వాహనాల వేలంలో రోడ్ వారంటీ ఉన్న మహేంద్ర బొలేరో, ఏపీఈ ఆటోతో పాటు టీవీఎస్ ఎక్సెల్, హీరోహోండా ప్యాషన్ ప్లస్ (స్క్రాప్) వేలం వేస్తున్నామని తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని ఆయన కోరారు.

కేడీసీలో 'క్యాంటీన్' లొల్లి

- తాళం వేసిన పీడీ
- పోలీసులకు ఫిర్యాదు చేసిన నిర్వాహకురాలు

హనుమకొండ చౌరస్తా, జూన్ 25 : కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో క్యాంటీన్ కోసం గొడవ జరుగుతోంది. కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ సోమయ్య తమను దుర్భాషలాడుతూ అగౌరపరిచాడని క్యాంటీ న్ నిర్వాహకురాలు బూర్గుల ప్రమద హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశా రు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం.. కేడీసీలో యాజమాన్యం అనుమతితో మార్చి 25న క్యాంటీన్ ప్రారంభించినట్లు ప్రమద తెలిపారు. అయితే, టెండర్ వేయాలని, అప్పటివరకు క్యాంటీన్ నడపవద్దని ఈ నెల 12న క్యాంటీన్‌కు పీడీ తాళం వేసి సీల్ వేశారని ఆరోపించారు. తాము వేసిన తాళాన్ని కూడా పగులగొట్టారని తెలిపా రు. క్యాంటిన్‌లో వంట సామగ్రి, ఫర్నిచర్, ఫ్యాన్లు ఏర్పాటు చేసుకుని మూడేళ్లు గా నిర్వహిస్తుంటే అకారణంగా తమను క్యాంటిన్ నుంచి వెళ్లగొట్టి పీడీ తాళం వేశాడని అన్నారు. తన దగ్గర పనిచేస్తున్న మరొకరికి క్యాంటీన్‌ను అప్పజెప్పాలని ప్రిన్సిపాల్, పీడీ చూస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ విషయమై కేడీసీ ఫిజికల్ డైరెక్టర్ సోమన్నను వివరణ కోరగా ప్రిన్సిపాల్ ఆదేశాల మేరకే క్యాంటీన్‌కు తాళం వేశానని, ఎవరినీ దుర్భాషలాడలేదని చెప్పా రు. కాగా, ప్రిన్సిపాల్ రాజారెడ్డిని వివరణ కోరగా మూడేళ్ల క్రితం కాలేజీ న్యాక్ పా యింట్ల కోసం క్యాంటీన్ ఉండాలంటే తెలిసిన వ్యక్తి ద్వారా బూర్గుల ప్రమదకు క్యాంటీన్ ఇచ్చామని తెలిపారు. అయితే, ఆమె చాయ్ బాగా చేయడం లేదని, ఆమె దగ్గర పనిచేస్తున్న మహిళ బాగా చేస్తుండడంతో క్యాంటీన్‌ను ఆమెకు ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు ప్రమద తనకే క్యాంటీన్ ఇవ్వాలని లొల్లి చేస్తుందని, అందుకే తాళం వేయించినట్లు తెలిపారు.

భూముల రిజిస్ట్రేషన్లలో పారదర్శకత పాటించాలి

అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలిస్తున్న రోహిత్‌సింగ్

రఘునాథపల్లి జూన్ 25: రైతులకు సంబంధించిన భూముల రిజిస్ట్రేషన్లలో అధికారులు పారదర్శకతను పాటించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రిజిస్ట్రేషన్‌కు కోసం వచ్చిన స్లాట్లను, రికార్డులను పరిశీలించిన రోహిత్‌సింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు భూసమస్యలుంటే వెంటనే వాటిని పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను కోరారు. ఏదేని సమస్య ఉంటే ఇరువర్గాల రికార్డులను పరిశీలించి వాస్తవాలకనుగుణంగా రైతుల పేరున పట్టాదారు పాస్‌బుక్స్ జారీచేయాలని అన్నారు. రైతులు స్లాట్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసి వారు ఇబ్బందులు పడకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యుగేందర్, ఆర్ఐ బలరాం పాల్గొన్నారు.

నేడు జీపీ ఉద్యోగుల సమస్యలపై కలెక్టరేట్ ఎదుట ధర్నా

జేఏసీ నాయకుడు కొమురెల్లి శ్రీనివాస్

దేవరుప్పులలో ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న జీపీ ఉద్యోగుల సంఘం నాయకులు

బచ్చన్నపేట, జూన్ 25 : గ్రామ పంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 26న జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు జేఏసీ నేత కొమురెల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాకు జిల్లాలోని అన్ని గ్రామాల పంచాయతీల ఉద్యోగులు తరలి రావాలని పిలుపునిచ్చారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానం నుంచి పంచాయతీ సిబ్బందిని విముక్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జీవో నంబర్ 51ని వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు , సిబ్బంది కాళ్ల ప్రభాకర్, నాగయ్య, టేకులపల్లి రాజు, శ్రీనివాస్, రాజిరెడ్డి, దయాకర్, కిష్టయ్య, లలిత, శ్యామల, శ్రీనివాస్, అన్వర్, బాబుగౌడ్, సురేశ్, శేఖర్, ఆశోక్, లచ్చమ్మ, సుధాకర్, నర్సయ్య, సామెలు, సాయిబాబా, మల్లేశం పాల్గొన్నారు.

ఎంపీడీవోకు జీపీ కార్మికుల వినతి

దేవరుప్పుల : తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) నేతృత్వంలో తమ సమస్యల పరిష్కారం కోసం బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలో ధర్నాకు తరలి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో లక్ష్మీనారాయణకు జీపీ ఉద్యోగులు వినతి పత్రం సమర్పించారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మండల అధ్యక్షుడు బస్వ రాంచందర్ నేతృత్వంలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు ధర్నాకు వెళ్లేందుకు అనుమతించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయ కులు సోమరాజ్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్‌లో ఎల్బీ కళాశాల విద్యార్థినికి గోల్డ్ మెడల్

సుకృతిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ అరుణ

హనుమకొండ చౌరస్తా, జూన్ 25 : లాల్‌బహుదూర్ కాలేజీలో ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న సుకృతి కిట్స్ కాలేజీలో జరిగిన జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొని మహిళల సింగిల్స్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ అరుణ తెలిపారు. అండర్-19 బాలికల సింగిల్స్ విభాగంలో మరో గోల్డ్ మెడల్ సాధించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సుకృతిని ప్రిన్సిపాల్‌తోపాటు ఫిజికల్ డైరెక్టర్ బీ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే రాజేందర్‌రెడ్డి, కాలేజీ సెక్రటరీ కం కరస్పాండెంట్ ఈ రాజేందర్, చైర్మన్ నిరంజన్, గేమ్స్ కమిటీ సభ్యులు రాజేశ్వరరావు, శృతి, రజిని, సునీత అభినందించారు.

అధికారుల నిర్లక్ష్యంతోనే విద్యార్థిని మృతి

- సకాలంలో దవాఖానకు తరలిస్తే ప్రాణాలతో వర్షిణి బతికేది..
- మృతురాలి కుటుంబ సభ్యులు
- బాధ్యులపై చర్యలకు డిమాండ్

కూతురు మృతితో రోధిస్తున్న తల్లిదండ్రులు (ఇన్‌సెట్‌లో) మృతురాలు వర్షిణి (ఫైల్)

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 25 : కేజీబీవీలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతోనే బాలిక మృతి చెందిందని మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చిల్పూరు మండలం ఫకీర్ తండాకు చెందిన ఇస్లావత్ పీరమ్మ, కిషన్ దంపతుల కూతురు ఇస్లావత్ వర్షిణి(14)ని. 9వ తరగతి చదువుతున్న వర్షిణిని ఈ నెల 21న ఉదయం 10 గంటలకు రాజవరం శివారులోని కస్తుర్బాగాంధీ విద్యాలయంలో తల్లి పీరమ్మ చేర్పించి వెళ్లింది. అదే రోజు వర్షిణి కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలుపుకుని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. బాధితురాలిని పాఠశాల సిబ్బంది మరుసటి రోజు గమనించి పీరమ్మకు ఫోన్ చేసి సమాచారం అందించారు. దీంతో ఆమె వచ్చి వర్షిణిని వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ అదే రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో వర్షిణి మృతి చెందిందని తల్లిదండ్రులు తెలిపారు.

పాఠశాల సిబ్బందితోనే వర్షిణి మృతి : మృతురాలి తల్లిదండ్రులు

వర్షిణి ప్రాణాలు కాపాడేందుకు పాఠశాల సిబ్బంది, విద్యాశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని మృతురాలి తల్లిదండ్రులు ఇస్లావత్ పీరమ్మ, కిషన్ ఆరోపిస్తున్నారు. తమ కూతురును పాఠశాలలో చేర్పించే క్రమంలో లగేజీని పరిశీలించలేదని, ఉదయం పాఠశాల గదులను శుభ్రం చేసేందుకు వచ్చిన ఆయా వర్షిణి వాంతులు చేసుకుని, నోటి నుంచి నురుగు రావడం గమనించి సిబ్బందికి తెలిపారని పీరమ్మ తెలిపారు. తాము పాఠశాలకు వచ్చే వరకూ మా కూతురు గురించి పట్టించుకోలేదన్నారు. వర్షిణి ఆత్మహత్యా యత్నానికి పాఠశాల సిబ్బంది కారణం కాదని తనతో రాయించుకున్నాకే దవాఖానకు తీసుకెళ్లేందుకు అనుమతి ఇచ్చారని పీరమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లే సమయంలో పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం ఎవరూ తమతో రాలేదన్నారు. అనంతరం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తీసుకెళ్లగా చికిత్స పొందుతూ రాత్రి సుమారు 10 గంటల సమయంలో మృతి చెందిందని వారు తెలిపారు.

విద్యార్థిని మృతిపై విచారణ జరపాలి

పాఠశాలలపై నోడల్ అధికారి, డీఈవో పర్యవేక్షణ లేకపోవడంతోనే ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, విద్యార్థిని వర్షిణి ఆత్మహత్యపై జిల్లా కలెక్టర్ విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గిరిజన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ భాస్కర్‌నాయక్ డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థిని చేర్చుకునే ముందు లగేజీ తనిఖీ చేయాల్సి ఉండేదన్నారు. కూల్‌డ్రింక్‌ను ఇతర విద్యార్థులు తాగి ఉంటే వారికి కూడా ప్రాణాపాయం జరిగేదన్నారు. వర్షిణి మృతికి పాఠశాల యాజమాన్యంకు ఎలాంటి సంబంధం లేదని మృతురాలి తల్లి పీరమ్మతో బలవంతంగా రాయించుకోడం ఎంతవరకు సమంజసమన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

మా నిర్లక్ష్యం ఏమిలేదు .. – సోని, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్ఓ

వర్షిణిని పాఠశాలలో చేర్చుకునే సమయంలో లగేజీని పరిశీలించాం. కూల్‌డ్రింక్ లాంటివి కనిపించలేదు. మరుసటి రోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో వర్షిణి వాంతులు చేసుకోవడంతో ఆమె తల్లికి సమాచారం ఇచ్చాం. ఏమి తిన్నావని విద్యార్థినిని అడిగితే ఏమీ తీసుకోలేదని చెప్పడంతో మేము మామూలే అనుకున్నాం. అనంతరం వర్షిణిని వారి తల్లికి అప్పగించాం. ఆ తర్వాత విద్యార్థిని పరిస్థితి సీరియస్‌గా ఉందని తెలిసి ఎంజీఎం దవాఖానకు వెళ్లి చూశాం. దీనిపై ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చాం. ఈ ఘటనలో తమ నిర్లక్ష్యం ఏమీ లేదు. వర్షిణి మృతి బాధాకరం.

స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

బుగులు వెంకన్నకు ఘనంగా పూజలు

చిల్పూరు, జూన్ 25 : మండల కేంద్రంలోని శ్రీ బుగులు వేం కటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి అష్టాదశ పాద పద్మారాధన పూజలు నిర్వహించారు. తిరుపతిలో జరిగినట్లుగా 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పాద పద్మారాధన పూజలు చేశారు. అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉత్సవమూర్తులను అలంకరించి వేదమంత్రాలతో పూజలు నిర్వహించారు. అనంతరం హోమం నిర్వహిం చి, స్వామివారి కల్యాణాన్ని కన్నులపండువగా కొనసాగించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు మాలోత్ రాజు దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా దం పతులు భక్తులకు అన్నదానం చేశారని ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న తెలి పారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ ఆడెపు రమేశ్, అసిస్టెంట్ వీరన్న, సిబ్బంది కృష్ణ, మల్లికార్జున్, గాదె రాజశేఖర్, మహేశ్, విశాల్, అజయ్, లక్ష్మి పాల్గొన్నారు.

దేవగిరి లక్ష్మన్నకు నియామక పత్రం ఇస్తున్న ఆలయ ఈవో

సోమేశ్వరాలయ ప్రధాన అర్చకుడిగా లక్ష్మన్న

పాలకుర్తి, జూన్ 25 : మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రధాన అర్చకుడిగా దేవగిరి లక్ష్మన్న పదోన్నతి పొందారు. ఈ మేరకు దేవస్థాన ఈవో భాగం లక్ష్మీప్రసన్న మంగళవారం ఉత్తర్వుల కాపీని అందజేశారు. మరోవైపు రాష్ట్ర అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డీవీఆర్ శర్మకు ఉపప్రధాన అర్చకుడిగా పదోన్నతి కల్పించారు. పదోన్నతి లభించిన అర్చకులను దేవాదాయ శాఖ అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ముంజ రాములు పాల్గొన్నారు.

బండనాగారంలో పరిసరాలను శుభ్రం చేయిస్తున్న భరత్‌కుమార్

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

బచ్చన్నపేట, జూన్ 25 : ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే సీజనల్ వ్యాధులు ప్రబలవని బండనాగారం, గోపాల్నగర్, కొడవటూరు పంచాయతీ కార్యదర